సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+20 వెల: ₹5.00
సంపుటి: 11
సంచిక: 31

# తొలిరోజు 62,274 మంది హాజరు

## ఎంసెట్ కన్వీనర్ సీహెచ్ సాయిబాబు వెల్లడి



విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో ఎంసెట్‌కు హాజరవుతున్న విద్యార్థులు

సాక్షి, అమరావతి: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి తొలిరోజు ఆదివారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు(ఎంసెట్–2018)కు 62,274 మంది హాజరయ్యారని ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సాయిబాబు తెలిపారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు. ఉదయం జరిగిన పరీక్షకు 32,772 మందికి గానూ 31,157మంది.. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 32,762 మందికి గానూ 31,117 మంది హాజరయ్యారని వివరించారు. మొత్తం ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 1,99,309 మంది.. అగ్రి, ఫార్మా తదితర కోర్సులో ప్రవేశాల కోసం 76,686 మంది దరఖాస్తు చేశారని చెప్పారు. ఈనెల 25 వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. కాగా, అంతకుముందు పరీక్ష పత్రానికి సంబంధించిన సెట్ కోడ్‌ను మంత్రి గంటా జేఎన్‌టీయూకే సెనేట్ హాల్‌లో విడుదల చేశారు.